

ముస్తాబైన తాండూరు ఈద్గా

నేడే బక్రీద్

ముస్తాబైన ఈద్గాలు

» జోరుగా గొర్రెలు, మేకల కొనుగోళ్లు

తాండూరు, జూన్ 6(ఆంధ్రజ్యోతి): జిల్లాలోనే అత్యధికంగా ముస్లింలు ఉన్న తాండూరు పట్టణంలో బక్రీద్ పండగ సందడి నెలకొంది. నేడు(శనివారం) బక్రీద్‌ను జరుపుకునేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసుకున్నారు. పట్టణంలోని పాత, కొత్త ఈద్గాలను ప్రార్థనలు నిర్వహించేందుకు ముస్తాబు చేశారు. రెండు రోజులుగా మున్సిపల్ పారిశుధ్య సిబ్బంది ఈద్గా మైదానాలను శుభ్రం చేశారు. ప్రార్థనలు జరిగే ప్రాంతంలో ఈద్గా కమిటీల ఆధ్వర్యంలో మంచి నీటి సౌకర్యం, టెంట్లు, లైట్లు, మైక్ సెట్‌లను ఏర్పాటు చేయాలని మున్సిపల్ అధికారులకు విన్నవించారు. పండుగ సందర్భంగా 'ఖుర్బానీ ' ఇవ్వడానికి గొర్రెలు, మేకల కొనుగోళ్లు జోరుగా సాగుతున్నాయి. గతేడాదితో పోలిస్తే ఈసారి ధరలు పెరిగాయని కొనుగోలుదారులు వాపోతున్నారు. తాండూరు డీఎస్పీ బాలకృష్ణారెడ్డి నేతృత్వంలో ఈద్గాల వద్ద పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈద్గాల వద్ద ఏర్పాటు చేసే కార్యక్రమాలకు ప్రభుత్వ చీఫ్‌విప్ మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి, తదితరులు పాల్గొనున్నారు.

భూభారతితో సమస్యల పరిష్కారం

» మేడ్చల్ కలెక్టర్ గౌతమ్



తహసీల్దార్‌తో మాట్లాడుతున్న కలెక్టర్ గౌతమ్

మూడుచింతలపల్లి, జూన్ 6(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి తీసుకొచ్చిన భూభారతి చట్టం అమలులో భాగంగా గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నారని మేడ్చల్ కలెక్టర్ గౌతమ్ అన్నారు. శుక్రవారం జగ్గంగూడ సంపన్‌బోల్ గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో ఆయన పాల్గొని దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకొని భూ సమస్యలు పరిష్కరించుకోవాలన్నారు. దరఖాస్తులను అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ చేసి పరిష్కరిస్తారని భూ సమస్యలకు సంబంధించి పలు సూచనలు సలహాలు చేస్తారని చెప్పారు. కార్యక్రమంలో ఆర్డీవో ఉపేందర్‌రెడ్డి, తహసీల్దార్ వెంకటనర్సింహారెడ్డి, మాజీ వైస్‌ఎంపీపీ శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ అఖిలేష్‌రెడ్డి, నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయులను సర్దుబాటు చేసుకోవాలని విద్యాశాఖ జారీ చేసిన ఉత్తర్వులపై ఉపాధ్యాయ సంఘాల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. పాఠశాలలు పునఃప్రారంభం కాక ముందే.. విద్యార్థుల ప్రవేశాలపై స్పష్టత రాక ముందే.. 13వ తేదీలోగా ఉపాధ్యాయులను ఏ ప్రాతిపదికన సర్దుబాటు చేస్తారని సంఘాల నేతలు ప్రశ్నిస్తున్నారు. జిల్లాలో మొత్తం 1,062 పాఠశాలలు ఉండగా, 4,239 మంది ఉపాధ్యాయులున్నారు.

సర్దుబాటు రగడ!

విద్యార్థుల ప్రవేశాల వేళ ఉపాధ్యాయుల సర్దుబాటు!

» 13వ తేదీలోపు పూర్తి చేయాలంటూ ఉత్తర్వులు
» విద్యాశాఖపై సంఘాల నేతల మండిపాటు
» విద్యార్థుల చేరికల తర్వాతే చేపట్టాలని డిమాండ్
» జిల్లాలో 4,239 మంది ఉపాధ్యాయులు





ప్రవేశాల అనంతరం చేపట్టాలి



జూన్ 13వ తేదీలోగా ఉపాధ్యాయుల సర్దుబాటు ప్రక్రియ పూర్తి చేయాలని విద్యాశాఖ ఉన్నతాధికారులు జారీ చేసిన ఉత్తర్వులు అసంబద్ధంగా ఉన్నాయి. 2015 జీవో ప్రకారం ఇప్పుడు సర్దుబాటు చేయడం సరైన నిర్ణయం కాదు. తప్పనిసరిగా సర్దుబాటు చేయాలని భావిస్తే విద్యార్థుల చేరికల ప్రక్రియ ముగిసిన తర్వాత జూలైలో అప్పటి విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా సర్దుబాటు చేస్తే ప్రయోజనం ఉంటుంది.

-పి.సత్యనారాయణరెడ్డి, టీయూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు, వికారాబాద్

ప్రాథమిక పాఠశాలల్లో ఐదో తరగతి విద్యార్థులు, ప్రాథమికోన్నత పాఠశాలల్లో ఏడో తరగతి విద్యార్థులు, ఉన్నత పాఠశాలల్లో పదో తరగతి విద్యార్థులు పరీక్షలు పూర్తి చేసుకుని బయటకు వెళ్లే వారిని మినహాయించి ప్రస్తుతం ఉన్న విద్యార్థుల సంఖ్యనే పరిగణనలోకి తీసుకుంటే అలాంటి పాఠశాలలకు తీవ్ర నష్టం జరగనుంది. పాఠశాలల్లో విద్యార్థుల చేరికల ప్రక్రియ ముగిసిన తర్వాత అప్పటి విద్యార్థుల ప్రవేశాలకు అనుగుణంగా సర్దుబాటు చేస్తే ప్రయోజనకరంగా ఉంటుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

బయటకు వెళ్లేవారిని మినహాయించి..

వికారాబాద్, జూన్6 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): ప్రభుత్వ పాఠశాలల్లో ఏటేటా తగ్గుతున్న విద్యార్థుల సంఖ్యను పెంపొందించేందుకు ఈ ఏడాది ఉపాధ్యాయులు ప్రత్యేక చొరవ తీసుకునేందుకు సన్నద్ధమైన ఈ సమయంలో ఉపాధ్యాయుల సర్దుబాటు వలన విద్యార్థుల తల్లిదండ్రుల్లో నమ్మకం కోల్పోతామని టీచర్లు చెబుతున్నారు. పాఠశాలల్లో విద్యార్థుల ప్రవేశాలు ముగిసిన తర్వాతనే సర్దుబాటు ప్రక్రియ చేపట్టాలని వారు స్పష్టం చేస్తున్నారు. సాధారణంగా ప్రభుత్వ పాఠశాలల్లో జూలై నెల వరకు విద్యార్థుల చేరికలు కొనసాగుతాయి. విద్యార్థుల చేరికలు ముగిసిన తర్వాత ఉపాధ్యాయులను సర్దుబాటు చేస్తే ప్రయోజనకరంగా ఉండి ప్రభుత్వ లక్ష్యం సాకరమవుతుందన్నారు. అలా కాదని ఉన్నతాధికారుల ఆదేశాల ప్రకారం 13వ తేదీలోగా సర్దుబాటు చేస్తే ఈ ప్రక్రియ అపహాస్యమయ్యే అవకాశాలు లేకపోలేదని సంఘాల నేతలు వాపోతున్నారు.

పాఠశాలలు	
ప్రాథమిక	776
ప్రాథమికోన్నత	111
ఉన్నత	175
మొత్తం	1,062

సర్దుబాటు నిబంధనలు..

ఉపాధ్యాయుల సర్దుబాటు ప్రక్రియలో మొదట పంచాయతీ పరిధిలో, తర్వాత స్కూల్ కాంప్లెక్స్, ఆ తర్వాత మండలం, అనంతరం జిల్లా పరిధిలో సర్దుబాటు చేయాల్సి ఉంటుంది. ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యకు

మిగతా 8వ పేజీలో...

సమాచారం

9 నుంచి డైట్ కౌన్సెలింగ్

వికారాబాద్, జూన్ 6 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో డీఈఈ-సెట్ 2025లో ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులకు జూన్ 9 నుంచి 13 తేదీ వరకు కౌన్సెలింగ్ నిర్వహించనున్నట్లు వికారాబాద్ ప్రభుత్వ డైట్ కళాశాల ప్రిన్సిపాల్ రామాచారి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మొదటి సంవత్సరం తెలుగు, ఉర్దూ, ఇంగ్లిష్ మీడియంలో అడ్మిషన్ల కోసం ఒరిజినల్ ధ్రువపత్రాలను పరిశీలించనున్నట్లు పేర్కొన్నారు. ర్యాంక్ కార్డు, హాల్ టికెట్, ఎస్ఎస్‌సీ, ఇంటర్ మెమోలు, 4 నుంచి 12వ తరగతి వరకు స్టడీ సర్టిఫికెట్లు ఆదాయం, కుల తదితర ఒరిజినల్ ధ్రువపత్రాలతో కళాశాలకు హాజరు కావాలని ఆయన ప్రకటనలో పేర్కొన్నారు.



తాండూరు - చించోళికి

రైలు మార్గం

రైల్వే జంక్షన్‌గా తాండూరు మార్పునకు కసరత్తు

తాండూరు, జూన్ 6(ఆంధ్రజ్యోతి): తాండూరు ప్రజలకు దక్షిణ మధ్య రైల్వే శాఖ త్వరలో మరో శుభవార్త తెలియనుంది. ఈ విషయాన్ని కాంగ్రెస్ సీనియర్ నాయకులు డాక్టర్ సంపత్ కుమార్, తాండూరు ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డితో కలిసి వెల్లడించారు. తాండూరు నుంచి చించోళి వరకు కొత్త రైల్వే మార్గాన్ని ఏర్పాటు చేసేందుకు కర్ణాటక రాష్ట్రం గుల్బార్గ మాజీ ఎంపీ ఉమేశ్ యాదవ్ గతంలో బీజేపీ ఎంపీగా ఉన్న సమయంలో నుంచి ఈ రైలు మార్గం కోసం కృషి చేస్తున్నారు. కొత్త రైల్వే మార్గంపై కర్ణాటకలో ఉమేశ్‌యాదవ్ ఇప్పటికే ఒక ప్రకటన చేశారు. కాగా, తాండూరు రైల్వే స్టేషన్‌ను జంక్షన్‌గా మార్చేందుకు కసరత్తు కొనసాగుతోంది. ఈ రైలు మార్గానికి భూసేకరణ సర్వే పూర్తి జరిగింది. కొత్త రైల్వే మార్గం ఏర్పాటుకు పూర్తి సహాయ సహకారం అందిస్తామని తాండూరు ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి వెల్లడించారు.

లక్ష్యం 70.60 లక్షలు



వన మహోత్సవానికి మొక్కలు సిద్ధం

గ్రామాల వారీగా నర్సరీల ఏర్పాటు
ఒక్కో నర్సరీలో 10-40 వేల మొక్కలు
జూలై మొదటి వారంలో నాటేలా ఏర్పాట్లు
మేడ్చల్‌లో శాఖల వారీగా లక్ష్యం కేటాయింపు

మేడ్చల్, జూన్ 6(ఆంధ్రజ్యోతి ప్రతినిధి): జిల్లాలో వన మహోత్సవం లక్ష్యం ఖరారైంది. ఈ ఏడాది జిల్లా వ్యాప్తంగా 70.60 లక్షల మొక్కలు నాటేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ఇందుకోసం జిల్లాలోని వివిధ శాఖలు, మున్సిపాల్టీలకు లక్ష్యాన్ని నిర్ణయించారు. గత ప్రభుత్వం ప్రారంభించిన హరితహారానికి కాంగ్రెస్ ప్రభుత్వం సైతం ప్రాధాన్యం ఇస్తూ కొనసాగిస్తోంది. జిల్లాలోని అన్ని పంచాయతీల్లో ఒక్కో నర్సరీని ఏర్పాటు చేసి 10 వేల నుంచి 40 వేల మొక్కల వరకు పెంచుతున్నారు. కాగా, జిల్లాలో ప్రస్తుతం గ్రామాలన్ని మున్సిపాల్టీలుగా మారిపోయాయి. నర్సరీల్లో లక్ష్యానికి అవసరమైన వివిధ రకాల మొక్కలను హరితహారంలో నాటేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నారు. ఎండల తీవ్రతతో మొక్కలు ఎండిపోకుండా నీళ్లు పడుతున్నారు. నర్సరీలపై గ్రీన్ నెట్ షెడ్లను ఇదివరకే ఏర్పాటు చేశారు. పెరిగిన మొక్కలను జూలై మొదటి వారంలో నాటేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు.

మొక్కల సంరక్షణపై ఆరోపణలు

పొలం గట్లు, చెరువు కట్టలపై మొక్కలు నాటడంతో పాటు పశుపక్ష్యాదులు, కోతులు, ప్రజలు తినేందుకు అవసరమైన పండ్ల మొక్కలు, ఇళ్లలో పెంచే వివిధ రకాల పూల మొక్కలను నర్సరీల్లో పెంచుతున్నారు. పదేళ్ల నుంచి జిల్లాలో దాదాపు కోట్ల మొక్కలు నాటారు. వీటిని నాటే సమయంలో భవిష్యత్తు

మిగతా 8వ పేజీలో...

పది విడతల్లో 4.97 కోట్ల మొక్కలు

కాగా జిల్లాలో ఇప్పటి వరకు 10 విడతల్లో 4,97,25,000 మొక్కలు నాటారు. 2017-18లో 46.91 లక్షలు, 2018-19లో 54.55 లక్షలు, 2019-20లో 119.716 లక్షలు, 2020-21లో 70.43 లక్షలు, 2021-22లో 57.50 లక్షలు, 2022-23లో 63.90 లక్షలు, 2023-24లో 39.27 లక్షల చొప్పున మొక్కలు నాటారు. కాగా, ఈ ఏడాది జిల్లాలో 70 లక్షల మొక్కలు నాటాలనే లక్ష్యంగా ప్రణాళిక చేపట్టారు. జిల్లా యంత్రాంగం మొత్తం వర్షాలు సమృద్ధిగా పడగానే కార్యక్రమాన్ని ప్రారంభించేందుకు ప్రణాళిక సిద్ధం చేసుకున్నారు. దీనిపై ఇప్పటికే అధికారులు సమీక్షా సమావేశాలు నిర్వహించారు.



బడీడు పిల్లలను పాఠశాలల్లో చేర్పించాలి

జిల్లా విద్యాధికారి విజయకుమారి



బడిబాటను ప్రారంభిస్తున్న డీఈవో విజయకుమారి

కీసర, జూన్6(ఆంధ్రజ్యోతి): బడీడు పిల్లలను తప్పక పాఠశాలల్లో చేర్పించాలని మేడ్చల్ జిల్లా విద్యాధికారి విజయకుమారి అన్నారు. శుక్రవారం ఆమె కీసరలో బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రైవేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేస్తున్నట్లు ఆమె తెలిపారు. ప్రభుత్వ బడులలో మెరుగైన వసతులు కల్పిస్తున్నామన్నారు. విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు, సకాలంలో అందే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వ పాఠశాలలో వంద శాతం ఉతీర్ణతకు ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా అత్యధికంగా అడ్మిషన్లు తీసుకురావాలని ఆమె తెలిపారు. బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించాలని, ఎవరైనా బాల కార్మికులను పని పెట్టుకున్న వారిని చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో అడల్ట్ ఎడ్యుకేషన్ మేడ్చల్ జిల్లా ఇన్‌చార్జి అనిత, మండల ఇన్‌చార్జి విద్యాధికారి జమదగ్ని, పాఠశాల చైర్మన్ జబీనా ఫాతిమా, ప్రధానోపాధ్యాయులు కే. రవి, స్నేహలత, వకుళాదేవి, చంద్రారెడ్డి లతో పాటు పలువురు పాల్గొన్నారు.

బడిబాట పట్టేవారేరీ?

అడ్మిషన్లు పూర్తి చేసిన ప్రైవేట్ స్కూళ్లు

మేడ్చల్, జూన్ 6(ఆంధ్రజ్యోతి ప్రతినిధి): విద్యార్థులంతా ప్రైవేటు స్కూళ్ల బాట పట్టిన తర్వాత తాపీగా విద్యాశాఖ అధికారులు బడిబాట పట్టడం వల్ల ఉపయోగం ఏమిటనే అభిప్రాయాలు వెలువడుతున్నాయి. నెల రోజులుగా మండుటెండలో ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులు, యాజమాన్యాలు ఇంటింటి ప్రచారం చేస్తూ అడ్మిషన్లు తీసుకున్నారు. ప్రైవేట్ వారు అంతా చక్కబెట్టుకున్న తర్వాత ప్రస్తుతం విద్యాశాఖ వారు బడిబాట ప్రారంభించారు. బడిబాట కార్యక్రమం పెట్టిన గత ఐదారు సంవత్సరాలుగా చేర్పించింది నామమాత్రమే.



తరచూ బ్రేక్‌డౌన్

డయాగ్నొస్టిక్ సెంటర్‌లో మొరాయిస్తున్న యంత్రాలు
ప్రైవేట్‌ను ఆశ్రయిస్తున్న వికారాబాద్ ప్రజలు

6

యాక్షన్ ప్లాన్ తయారు చేయండి

మెప్మా పీడీ రవికుమార్

తాండూరు, జూన్ 6(ఆంధ్రజ్యోతి): వంద రోజుల కార్యక్రమంలో భాగంగా మెప్మా విభాగం చేపట్టే కార్యక్రమాలకు పూర్తి స్థాయి యాక్షన్ ప్లాన్ తయారు చేయాలని మెప్మా పీడీ రవికుమార్ ఆదేశించారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్ని టార్గెట్‌లు పూర్తి స్థాయిలో అమలు చేయాలని సూచించారు. అమృత్ 2.0 పథకం కింద ఎంపికైన అమృత్ మిత్రుల ద్వారా ఎప్పటికప్పుడు ఆర్పీలు పనులు చేయించాలని తెలిపారు. కార్యక్రమంలో మెప్మా టీఎంసీ రాజేంద్ర ప్రసాద్, కోఆర్డినేటర్ విశాల, ఆర్పీలు పాల్గొన్నారు.

రోడ్డు పనులను వేగవంతం చేయాలి

వికారాబాద్ కలెక్టర్ ప్రతీక్‌జైన్



అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రతీక్‌జైన్

కొడంగల్/దుద్యాల, జూన్ 6 (ఆంధ్రజ్యోతి): రోడ్డు నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ ప్రతీక్‌జైన్ అధికారులను, కాంట్రాక్టర్లను ఆదేశించారు. శుక్రవారం కొడంగల్ వేంకటేశ్వరస్వామి ఆలయ అభివృద్ధిలో భాగంగా ఇళ్లు కోల్పోతున్న కుటుంబాలకు స్థలాలను కేటాయించేందుకు చదును చేస్తున్న భూమిని, రోడ్డు పనులను ఆయన పరిశీలించారు. అదే విధంగా బుల్కాపూర్ బీటీ రోడ్డు, చిట్లపల్లి తండా వరకు చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించారు. రోడ్డు నిర్మాణ పనుల్లో ఎలాంటి లోటుపాట్లకు తావు ఇవ్వకుండా

మిగతా 8వ పేజీలో...

పనుల్లో నాణ్యత పాటించాలి

బొంరాస్‌పేట్, జూన్ 6 (ఆంధ్రజ్యోతి): బొంరాస్‌పేట్ మండలంలో చేపడుతున్న అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలని కలెక్టర్ ప్రతీక్‌జైన్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం మండలంలో నూతనంగా నిర్మిస్తున్న రోడ్డు పనులను ఆయన తనిఖీ చేశారు. బుర్రితండా నుంచి బొంరాస్‌పేట్ వయా మెట్లకుంట వరకు నిర్మించే రోడ్డు, టేకులగడ్డ తండా నుంచి ధారూర్ మండలం గురుదొడ్ల గ్రామం వరకు, సాలిండాపూర్ జెడ్పీ రోడ్డు వయా మాలకుంట నుంచి ముద్దాయిపేట్ వరకు రోడ్డు పనులను ఆయన పరిశీలించారు. అలాగే జాతీయ రహదారి నుంచి చౌదర్‌పల్లి రోడ్డు, కొత్తూర్ నుంచి దేవనూర్, బొంరాస్‌పేట్ మండల కేంద్రానికి రోడ్డు, మార్గమధ్యలో నిర్మిస్తున్న కల్వర్టు పనులను తనిఖీ చేశారు. అదే విధంగా బురాన్‌పూర్‌లో నిర్మించే ఇంటిగ్రేటెడ్ పాఠశాల, బొంరాస్‌పేట్ పాఠశాలలను సందర్శించి భవన నిర్మాణ పనులను పరిశీలించారు. బురాన్‌పూర్‌లో బడిబాట కార్యక్రమంలో ఉపాధ్యాయులతో మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేశ్‌రెడ్డి, కడా ప్రత్యేకాధికారి వెంకటరెడ్డి, పంచాయతీరాజ్ ఈఈ సత్యనారాయణరెడ్డి, డీఈ సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

తరచూ బ్రేక్ డౌన్



వికారాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలోని టీహబ్ రక్తపరీక్షల కేంద్రం



బయోకెమిస్ట్రీ మిషన్‌కు మరమ్మతు చేస్తున్న టెక్నీషియన్స్

డయాగ్నొస్టిక్ సెంటర్‌లో మొరాయిస్తున్న యంత్రాలు
16 రోజుల్లో రెండు రోజులే పనిచేసిన యంత్రం
గతంలోనూ ఇవే అవస్థలు
ప్రైవేటు కేంద్రాలను ఆశ్రయిస్తున్న రోగులు
పట్టించుకోని అధికారులు

వికారాబాద్, జూన్ 6 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ డయాగ్నొస్టిక్స్ హబ్(టీహబ్) వికారాబాద్ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయగా వాటి సేవలు ప్రజలకు పెద్ద తలనొప్పిగా మారాయి. ఎప్పుడూ మిషన్లు బ్రేక్ డౌన్ అవుతూ ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. మే 19న బయో కెమిస్ట్రీ మిషన్ బ్రేక్ డౌన్ కాగా తిరిగి 24, 25 తేదీల్లో పనిచేసి మళ్లీ బ్రేక్ డౌన్ అయింది. ప్రస్తుతం ఈ మిషన్‌కు మరమ్మతులు చేస్తుండగా ఎప్పుడు అందుబాటులోకి వస్తుందో తెలియడం లేదు.

40 ఆసుపత్రులకు అనుసంధానం

వికారాబాద్‌లో ఏర్పాటు చేసిన టీ హబ్‌కు రెండు జిల్లాల్లోని 40 ఆసుపత్రులను అనుసంధానం చేశారు. దీని పరిధిలో ఆలూరు, బంట్వారం, బషీరాబాద్, బొంరాస్‌పేట, చందనవెల్లి, చన్‌గోముల్, చేవెళ్ల, చిట్యాల్, దారూరు, దోమ పీహెచ్‌సీలతోపాటు కొడంగల్ సీహెచ్‌సీ, పీహెచ్‌సీలు ఉన్నాయి. అలాగే కొందుర్గు, కోట్‌పల్లి, కుల్కచర్ల, మర్పల్లి, మొయినాబాద్, మోమిన్‌పేట, నాగసముంద్ర్, నవల్గా, పరిగిలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ తోపాటు పెద్దేముల్ పీహెచ్‌సీ, పూడూరు, రామయ్యగూడ, షాబాద్, శంకర్‌పల్లి, సిద్దులూరు పీహెచ్‌సీలు ఉన్నాయి. తాండూరు డీహెచ్‌తో పాటు యూపీహెచ్‌సీ, తాండూరు ఎంసీహెచ్, తాండూరు పీహెచ్‌సీ, వికారాబాద్‌లోని కమ్యూనిటీ హెల్త్‌సెంటర్, యూపీహెచ్‌సీ ఉన్నాయి. యాలాల పీహెచ్‌సీ, తాండూరు, వికారాబాద్, కొడంగల్‌లోని బస్తీ దవాఖానాలు ఈ హబ్ పరిధిలో ఉన్నాయి.

117 రకాల పరీక్షలు.. నిలిచిన సేవలు

వికారాబాద్‌లోని టీహబ్‌లో ప్రస్తుతం 117 రకాల రక్త పరీక్షలు చేస్తున్నారు. ప్రస్తుతం 110 రకాల సేవలు అందుబాటులో ఉన్నప్పటికీ బయోకెమిస్ట్రీ సేవలు మాత్రం ప్రజలకు సరిగా అందడం లేదు. బయో కెమిస్ట్రీలో ముఖ్యంగా షుగర్ వాధిగ్రస్తులకు సంబంధించిన పరీక్షలు ఉంటాయి. అవి ప్రస్తుతం వారికి అందడం లేదు. మే 19న మిషన్ బ్రేక్ డౌన్ కాగా 24న మరమ్మతులు చేయించారు. తర్వాత రెండు రోజులు పని చేసి మళ్లీ బ్రేక్ డౌన్ అయింది. ప్రస్తుతం ఇంకా మరమ్మతులు కొనసాగిస్తుండగా ఆ సేవలు ఎప్పుడు అందుబాటులోకి వస్తాయో తెలియని పరిస్థితి నెలకొంది. బయో కెమిస్ట్రీలో ముఖ్యంగా ఎల్ఎఫ్‌టీ, ఆర్ఎఫ్‌టీ, లిపిడ్ ప్రొఫైల్ టెస్ట్, యూరిక్ యాసిడ్ టెస్ట్, షుగర్ టెస్టులు(ఫాస్టింగ్, పోస్ట్ లంచ్), హెచ్‌బీఏ1సీ(గ్లైకేటెడ్ హిమోగ్లోబిన్), ఎలక్ట్రొలైట్స్ పరీక్షలు నిర్వహించాల్సి ఉండగా ఆ సేవలు అందడం లేదు.

ప్రైవేట్ వైపు పరుగులు

వికారాబాద్ టీహబ్‌లో పరీక్షలు జరుగకపోవడంతో ప్రజలు ప్రైవేటు వైపు వెళ్తున్నారు. ప్రైవేటులో రక్తపరీక్షలు చేసుకున్నప్పుడల్లా రూ.1,500 వరకు ఖర్చు రావడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. రెండు జిల్లాలకు చెందిన ప్రజలు ఈ సేవలను ఉపయోగించుకుంటున్న తరుణంలో త్వరగా మిషన్లను బాగు చేయించాలని, ప్రత్యామ్నాయంగా మిషన్లు అందుబాటులో ఉంచాలని ప్రజలు కోరుతున్నారు. టీహబ్‌లో ఉన్న ఈ మిషన్ మరమ్మతులకు గురైతే సేవలు నిలిచిపోయే పరిస్థితులు ఉన్నాయి. ఇప్పటికైనా అధికారులు కొత్త మిషన్ల ఏర్పాటు విషయంలో చొరవచూపాలని ప్రజలు కోరుతున్నారు.

కేంద్రం సుపరిపాలన అందిస్తోంది



మాట్లాడుతున్న బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షుడు సదానందరెడ్డి

వికారాబాద్/పరిగి, జూన్ 6 (ఆంధ్రజ్యోతి): ప్రజలకు కేంద్ర ప్రభుత్వం సుపరిపాలన అందిస్తుందని బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షుడు సదానందరెడ్డి అన్నారు. శుక్రవారం పరిగిలోని శ్రీ సాయి ఒకేషనల్ జూనియర్ కళాశాలలో కేంద్ర ప్రభుత్వం 11 సంవత్సరాల సుపరిపాలన వర్క్‌షాప్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అవినీతి మచ్చలేకుండా పాలన సాగిస్తుందన్నారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా ప్రధాని మోదీ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రామచంద్రయ్య, పరిగి పట్టణ అధ్యక్షుడు బాలకృష్ణారెడ్డి, మండల అధ్యక్షురాలు అనసూయ, కార్యవర్గ సభ్యులు కాసుల శ్రీనివాస్, ఆంజనేయులు, హరికృష్ణ, శ్రీశైలం, వార్ల ఆంజనేయులు, మండల ప్రధాన కార్యదర్శి రమేశ్, శ్యామ్ సుందర్, రంగంపల్లి అశోక్, అనిల్‌కుమార్, కోస్గి మల్లేశ్, అంగోతు మహేందర్, కోళ్ల నరసింహ, నారాయణ పాల్గొన్నారు. వికారాబాద్‌లో నిర్వహించిన కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు శివరాజ్ గౌడ్, చేవెళ్ల పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ అమరేందర్ రెడ్డి, నాయకులు చంద్రశేఖర్, గోపాల్, శ్రీశైలం, యాదయ్య, లింగం, రవీందర్ చారి, ఆనందం పాల్గొన్నారు.



బొడ్రాయి ప్రతిష్ఠలో మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి

వైభవంగా బొడ్రాయి ప్రతిష్ఠ

ఘట్‌కేసర్ రూరల్, జూన్ 6(ఆంధ్రజ్యోతి): ఘట్‌కేసర్ మున్సిపాలిటీలోని అవుశాపూర్‌లో శుక్రవారం బొడ్రాయి ప్రతిష్ఠ ఘనంగా జరిగింది. ఉదయం యంత్ర ప్రతిష్ఠ బలిహరణం, పూర్ణాహుతి, పండిత సన్మానం, మంగళహారతి, బొడ్రాయి ప్రతిష్ఠ కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం గ్రామ పొలిమేర చుట్టూ పొత్తి పోశారు. బొడ్రాయికి ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్‌యాదవ్, మాజీ ఎంపీపీ సుదర్శన్‌రెడ్డి, బొడ్రాయి కమిటీ నిర్వాహకులు, గ్రామస్తులు, మహిళలు బొడ్రాయికి నీళ్ల సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు.

పండుగలను ప్రశాంతంగా జరుపుకోవాలి

కడ్తాల్, జూన్ 6 (ఆంధ్రజ్యోతి): పండుగలను ప్రజలు శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని కడ్తాల సీఐ గంగాధర్ కోరారు. కడ్తాల పోలీస్‌స్టేషన్ ఆవరణలో ఎస్ఐ వరప్రసాద్ అధ్యక్షతన శుక్రవారం శాంతి సమావేశం నిర్వహించారు. సీఐ మాట్లాడుతూ బక్రీద్‌ను ముస్లింలు ప్రశాంతంగా జరుపుకోవాలని సూచించారు. గోవుల అక్రమ రవాణా నివారణ, బందోబస్తు విషయంలో ప్రజలంతా పోలీసులకు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై చంద్రశేఖర్, మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మీనర్సింహరెడ్డి, మాజీఎంపీటీసీ గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు ఆంజనేయులు, జహంగీర్‌అలీ, ఈర్షద్, జానిమీయా, మౌళిసాబ్, బాబా, లతీఫ్, మహేశ్, తదితరులు పాల్గొన్నారు.

పని చేయకున్నా వేతనాలు!

తాండూరు బల్దియాలో ఇద్దరిని వెనుకేసుకొస్తున్న అధికారి

తాండూరు, జూన్ 6(ఆంధ్రజ్యోతి): తాండూరు మున్సిపాలిటీలో కొందరు సిబ్బందికి పని చేయకున్నా వేతనాలు చెల్లించడం పలు ఆరోపణలకు తావిస్తోంది. తాండూరు మున్సిపాలిటీ డంపింగ్ యార్డులో పని చేస్తున్న మురళి, నైట్ డ్యూటీ చేస్తున్న హరికృష్ణ 20 రోజులు డుమ్మా కొట్టినా వారికి పూర్తి వేతనం ఇవ్వాలని మున్సిపల్ అధికారి సంబంధిత సెక్షన్‌కు ఆదేశాలు ఇవ్వడం వివాదాస్పదమైంది. ప్రస్తుతం వీరు పని చేయడం లేదని, తమ శాఖ నుంచి ఇతర శాఖకు మార్చాలని శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఉమేష్ గత నెల 20న స్వయంగా మున్సిపల్ కమిషనర్‌ను కోరినా వారిని మార్చకుండా అదే శాఖలో కొనసాగించడం చూస్తుంటే ఆ ఇద్దరిని వెనుకేసుకొస్తున్నారని విమర్శలు వస్తున్నాయి. కొంత మంది సిబ్బంది, జవాన్లు నిజాయితీగా పూర్తి సమయం కేటాయించి పని చేస్తే వారికి సకాలంలో వేతనాలు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారు. కొంత మంది జవాన్లు, మున్సిపల్ శానిటరీ వర్కర్లకు పని చేయకున్నా హాజరు వేస్తున్నారు. వర్కర్ల వేతనాలు బ్యాంకు ఖాతాల్లో పడినప్పుడు వాటిని విత్‌డ్రా చేసుకునే సమయంలో కమీషన్లు తీసుకునేందుకు బ్యాంకు వద్దనే తిష్ట వేస్తున్నట్లు పలువురు ఆరోపిస్తున్నారు. ఈ విషయమై శానిటేషన్ విభాగానికి ఫిర్యాదులు వెళ్లడంతో శానిటరీ ఇన్‌స్పెక్టర్ జవాన్లకు హెచ్చరికలు జారీ చేశారు. కొంతమంది సిబ్బందిని మాముళ్ల వసూళ్ల కోసం, సొంత పనుల కోసం వినియోగించుకుంటున్నట్లు మిగతా కార్మికులు ఆరోపిస్తున్నారు.


చేవెళ్ల మార్కెట్ యార్డును పరిశీలిస్తున్న ప్రత్యేకాధికారి శ్రీధర్

పకడ్బందీగా వంద రోజుల ప్రణాళిక

» చేవెళ్ల మున్సిపల్ ప్రత్యేకాధికారి శ్రీధర్

చేవెళ్ల, జూన్ 6 (ఆంధ్రజ్యోతి) : చేవెళ్ల మున్సిపాలిటీని పచ్చదనం, పరిశుభ్రతగా తీర్చిదిద్దేందుకు ప్రజలందరూ భాగస్వాములు కావాలని మున్సిపల్ శాఖ జాయింట్ డైరెక్టర్, చేవెళ్ల మున్సిపల్ ప్రత్యేకాధికారి పి.శ్రీధర్ పిలుపునిచ్చారు. వంద రోజుల ప్రణాళికలో భాగంగా శుక్రవారం ఆయన చేవెళ్ల మున్సిపల్ కార్యాలయాన్ని సందర్శించారు. పట్టణంలోని కూరగాయల మార్కెట్, నర్సరీతోపాటు ప్రత్యేకంగా నిర్మించిన మున్సిపల్ కార్యాలయ భవనాన్ని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 18 వార్డులతో చేవెళ్ల కొత్త మున్సిపాలిటీగా ఏర్పడిందన్నారు. పూర్తిస్థాయి మ్యాప్ తయారు చేయడం జరిగిందన్నారు. వార్డుల ఏర్పాటుపై అభ్యంతరాలు ఉంటే మున్సిపల్ కార్యాలయంలో ఫిర్యాదు చేయాలని సూచించారు. చేవెళ్ల మున్సిపాలిటీని ఆదర్శమున్సిపాలిటీగా మార్చేందుకు వంద రోజుల ప్రణాళికను పకడ్బందీగా అమలు చేయనున్నట్లు పేర్కొన్నారు. అభివృద్ధికి దాతలు ముందుకు రావాలని కోరారు. ప్రస్తుతం సాధారణ నిధులతో పనులు జరుగుతున్నాయన్నారు. కార్యక్రమంలో కమిషనర్ పూర్ణచందర్, అధికారులు, సిబ్బంది ఉన్నారు.


మాట్లాడుతున్న కాటం స్వరూప

రాజీమార్గమే రాజమార్గం

» జూనియర్ సివిల్ జడ్జి కాటం స్వరూప

ఆమనగల్లు, జూన్ 6(ఆంధ్రజ్యోతి): రాజీ మార్గమే రాజమార్గమని ఆమనగల్లు జూనియర్ సివిల్ జడ్జి కాటం స్వరూప అన్నారు. రాజీ మార్గం ద్వారా కేసులను సత్వరం పరిష్కరించుకోవడానికి జాతీయ లోక్ అదాలత్‌లు దోహద పడుతాయని పేర్కొన్నారు. ఆమనగల్లు పట్టణంలోని కోర్టు ఆవరణలో ఈనెల 14న నిర్వహించే లోక్ అదాలత్ కార్యక్రమంపై అధికారులతో సమావేశం నిర్వహించారు. జూనియర్ సివిల్ జడ్జి కాటం స్వరూప అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆమనగల్లు, కడ్తాల, మాడ్గుల, తలకొండపల్లి మండలాల పోలీస్, ఎక్సైజ్ శాఖ అధికారులు పాల్గొన్నారు. ఆయా మండలాల పరిధిలోని పెండింగ్‌లో ఉన్న కేసుల వివరాలను ఆమె అడిగి తెలుసుకున్నారు. లోక్ అదాలత్ గురించి కక్షిదారులకు సమాచారం అందించి ఎక్కువ కేసులు పరిష్కారం అయ్యేలా చూడాలని సూచించారు. కక్షిదారులు సమయం, డబ్బు వృథా చేసుకోకుండా రాజీమార్గం ద్వారా పరిష్కరించుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ఏపీపీ కార్తీక్, సీఐలు జానకీరామ్ రెడ్డి, గంగాధర్, ఎక్సైజ్ సీఐ బద్యనాథ్, ఆమనగల్లు, కడ్తాల, తలకొండపల్లి ఎస్ఐలు వెంకటేశ్, శ్రీకాంత్, వరప్రసాద్, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.


శామీర్‌పేట కొనుగోలు కేంద్రం ఎదుట ఆందోళన చేస్తున్న రైతులు

గన్నీ బ్యాగుల కొరత.. రైతుల ఆందోళన

శామీర్‌పేట, జూన్ 6 (ఆంధ్రజ్యోతి): గన్నీ బ్యాగుల కొరతతో రైతులు రైతులు ఇబ్బందులు పడుతున్నారు. శామీర్‌పేట రైతు సహకార సంఘంలో జిల్లా సివిల్ సప్లయ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రానికి ధాన్యం తరలించేందుకు రైతులకు కావాల్సిన గోనె సంచులను నిర్వాహకులు అందించలేదు. ఈ కేంద్రంలో 8,000 వేల గోనె సంచులు అవసరం ఉండగా 2,400 మాత్రమే అందుబాటులో ఉండడంతో ఆ సంచులను ఏ రైతుకు ఇవ్వాలో తెలియని పరిస్థితి ఏర్పడింది. దీంతో శుక్రవారం కొనుగోలు కేంద్రం ఎదుట రైతులు ఆందోళన చేశారు.


వివరాలు తెలుసుకుంటున్న సీపీ అవినాష్ మహంతి

పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ

కేశంపేట జూన్ 6(ఆంధ్రజ్యోతి): కేశంపేట పోలీస్ స్టేషన్‌ను సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి శుక్రవారం రాత్రి ఆకస్మికంగా తనిఖీ చేశారు. శంషాబాద్ డీసీపీ రాజేశ్, శంషాబాద్ అడిషనల్ డీసీపీ పూర్ణచందర్, షాద్‌నగర్ ఏసీపీ లక్ష్మీనారాయణతో కలిసి పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్‌స్టేషన్లో రికార్డులను పరిశీలించి సిబ్బందికి సూచనలు చేశారు. నేరాల నియంత్రణలో పోలీసుల పాత్ర ఎంతగానో ఉంటుందని తెలిపారు. నేర నియంత్రణలో భాగంగా ప్రజలతో మమేకమై ఉండాలని సూచించారు. అలాగే స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఉన్న సమస్యలను స్థానిక పోలీస్ కానిస్టేబుల్ లను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటు లో ఉండి వారి సమస్యలను పరిష్కరించాలని సీఐ నరహరి, ఎస్సై రాజ్ కుమార్‌కు సూచించారు.

మున్సిపల్ సిబ్బందికి వైద్య పరీక్షలు


మున్సిపల్ సిబ్బందికి చికిత్స చేస్తున్న వైద్యులు

శంషాబాద్, జూన్ 6 (ఆంధ్రజ్యోతి): సీఎం రేవంత్‌రెడ్డి చేపట్టిన 100 రోజుల యాక్షన్ ప్లాన్ కార్యక్రమంలో భాగంగా శంషాబాద్ మున్సిపాలిటీలోని వివిధ శాఖల్లో పనిచేస్తున్న సిబ్బందికి శుక్రవారం శంషాబాద్ మున్సిపల్ కేంద్రంలోని మహిళామండలి ప్రాంగణంలో వైద్య శిబిరం నిర్వహించారు. రక్తపోటు, బ్లడ్ షుగర్, థైరాయిడ్ తదితర వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ శిబిరంలో మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ సుష్మామహేందర్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్ సంజయ్‌యాదవ్, కమిషనర్ సుమన్‌రావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ లక్ష్మయ్య పాల్గొన్నారు.

గ్రామీణ పేదరిక నిర్మూలనే లక్ష్యం

పరిగి, జూన్ 6 (ఆంధ్రజ్యోతి): గ్రామీణ పేదరిక నిర్మూలనే లక్ష్యంగా ర్యాంప్ ప్రోగ్రామ్ నిర్వహిస్తున్నట్లు పరిశ్రమల శాఖ జీయం మహేశ్వర్ అన్నారు. పరిగి మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో శుక్రవారం ర్యాంప్ ప్రోగ్రాం నిర్వహించారు. రైజింగ్ అండ్ యాక్సిలరేటింగ్, ఎంఎస్ఎంఈఈ పెర్ఫార్మెన్స్ ర్యాంప్ అనేది ప్రపంచ బ్యాంకు నిధులతో సూక్ష్మ, చిన్న మధ్య తరహా పరిశ్రమల పరిపుష్టి చేయనున్న పథకమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎల్ఈఏపీ యంసీ సభ్యురాలు కవితా రాజేశ్, ఏపీయం శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న జీఎం మహేశ్వర్

కొత్లాపూర్ ఎల్లమ్మకు ప్రత్యేక పూజలు



తాండూరు రూరల్, జూన్ 6, (ఆంధ్రజ్యోతి): కొత్లాపూర్ రేణుకా ఎల్లమ్మ ఆలయ ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. నాలుగో శుక్రవారం కర్ణాటక ప్రాంతం నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి మొక్కులు తీర్చుకున్నారు. దీంతో ఆలయ ప్రాంగణం భక్తులతో సందడిగా మారింది. పూజల్లో భాగంగా ప్రధాన ఘట్టాలు ముగియడంతో నిర్వాహకులు, పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు. ఎస్ఐ విఠల్‌రెడ్డి ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. ఆలయ కమిటీ చైర్మన్ నవీన్‌రెడ్డి, దేవాదాయ శాఖ ఈవో శేఖర్‌గౌడ్, మాజీ సర్పంచ్ బుడ్డెల్లి సాయిలు భక్తులకు ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. ఆలయ పూజారి శ్రీనివాస్ పంతులు, ప్రతినిధులు రవి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈనెల 11న పౌర్ణమితో ఉత్సవాలు ముగుస్తాయని ఆలయ కమిటీ చైర్మన్, ఈవో శేఖర్‌గౌడ్ పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు బైండ్ల రాజు, లాలయ్య గౌడ్, లల్లానాయక్, శాంతప్ప, చెవిటి లక్ష్మి, ప్రవీణ్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

యథేచ్ఛగా బెల్లం అమ్మకాలు

» గుడుంబా తయారీదారులకు ఊతం

» ఓ ట్రాన్స్‌పోర్ట్ నిర్వాహకుడి అండదండలతో దిగుమతి

» ఆమనగల్లులో దుకాణాలకు గుట్టుగా సరఫరా



ఆమనగల్లు, జూన్ 6(ఆంధ్రజ్యోతి): గుడుంబా రహిత తెలంగాణ దిశగా ప్రభుత్వం ఎక్సైజ్ శాఖ ద్వారా పకడ్బందీ చర్యలు తీసుకుంటుంటే ఆమనగల్లులో అందుకు భిన్నంగా బెల్లం వ్యాపారం యథేచ్ఛగా కొనసాగుతోంది. దీంతో ప్రభుత్వ లక్ష్యం నెరవేరే పరిస్థితి కనిపించడం లేదు. స్థానిక ఎక్సైజ్ అధికారులు నాటుసారా నిరోధం, బెల్లం నిరోధానికి చర్యలు చేపడుతుంటే మరో వైపు కొందరు వ్యాపారులు వాటిని ప్రోత్సహించేలా వ్యవహరిస్తున్నారు. బెల్లం విక్రయాల కారణంగానే మళ్లీ గుడుంబా తయారీ సాగుతుందన్న విమర్శలు ఉన్నాయి. హైదరాబాద్ నుంచి ఓ ట్రాన్స్‌పోర్ట్ నిర్వాహకుడు పెద్ద ఎత్తున బెల్లం దిగుమతి చేసుకొని దుకాణాలకు సరఫరా చేస్తున్నాడు. కొందరు వ్యాపారులు సిండికేట్‌గా ఏర్పడి బెల్లాన్ని దుకాణాల వారీగా సరఫరా చేస్తూ అందినకాడికి దండుకుంటున్నారన్న ఆరోపణలున్నాయి. ఎక్సైజ్ అధికారుల కండ్లు గప్పి బెల్లం అక్రమ వ్యాపారం చీకటి వేళ కొనసాగిస్తున్నారు. రోజూ పెద్దఎత్తున బెల్లం ఆమనగల్లులో సరఫరా, విక్రయాలు జరుగుతున్నాయని సమాచారం. బెల్లం వ్యాపారుల మూలంగానే ప్రభుత్వ లక్ష్యం నీరు గారుతుందని పలువురు స్థానికులు వాపోతున్నారు.

గుట్టుచప్పుడు కాకుండా..

ట్రాన్స్‌పోర్ట్ ముసుగులో బెల్లం దందా జోరుగా కొనసాగుతున్నది. పొరుగుప్రాంతాలకు కూడా సదరు ట్రాన్స్‌పోర్ట్ నిర్వాహకుడే బెల్లం సరఫరా చేస్తున్నట్లు సమాచారం. ఎక్సైజ్ అధికారులు మొక్కుబడిగా తనిఖీలు నిర్వహిస్తుండటంతో బెల్లం విక్రయాలు ఇటీవల అధికమైనట్లు ఫిర్యాదులు ఉన్నాయి. హైదరాబాద్‌కు చేరువలో ఉన్న ఆమనగల్లుకు కొందరు వ్యాపారులు కార్లు, ఇతర వాహనాల్లో బెల్లం దిగుమతి చేసుకొని గుడుంబా తయారు చేసే వారికి గుట్టు చప్పుడు కాకుండా సరఫరా చేస్తున్నట్లు సమాచారం. తెల్లబెల్లం చాటున నల్లబెల్లం, నవసాగరం, పటిక కూడా దుకాణాలలో జోరుగా విక్రయిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. చిన్నచిన్న వాటికి హడావిడి చేసే ఎస్‌వోటీ, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు బెల్లం విక్రయాలను అరికట్టడం పై దృష్టి సారించకపోవడం విమర్శలకు తావిస్తోంది. పండగలు, శుభకార్యాల సమయంలో కిరాణ షాపుల్లో ఒకటి రెండు కిలోల బెల్లం విక్రయానికి కూడా అనుమతులు తీసుకోవాలంటున్న సంబంధిత అధికారులు పెద్దమొత్తంలో దిగుమతి చేసుకుంటున్న సిండికేట్ వ్యాపారులపై చర్యలు తీసుకోకపోవడంతో అనుమానాలకు తావిస్తుంది. ఏదిఏమైనా ఆమనగల్లు ప్రాంతంలో బెల్లం వ్యాపారానికి అడ్డుకట్ట వేయకపోతే గుడుంబా వాసన గుప్పుమనే అవకాశం లేకపోలేదని పలువురు పలు విధాలుగా చర్చించుకుంటున్నారు.

ప్రత్యేక నిఘా పెట్టాం



ఆమనగల్లు ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో బెల్లం విక్రయాలపై నిఘా పెట్టాం. నిబంధనలు అతిక్రమించిన పలువురు వ్యాపారులపై కేసులు నమోదు చేసి తహసీల్దార్ల ఎదుట బైండోవర్ చేశాం. నల్లబెల్లం, తెల్ల బెల్లం ఏదైనా పరిమితికి మించి నిల్వ ఉంటే కేసులు నమోదు చేస్తున్నాం. ట్రాన్స్‌పోర్ట్ వాహనాలను ఎప్పటికప్పుడు తనిఖీ చేస్తున్నాం.

- బద్యనాథ్ చౌహాన్, ఎక్సైజ్ సీఐ, ఆమనగల్లు


ఎన్‌సీసీ కార్యాలయాన్ని సీఎస్ రావుతో కలిసి ప్రారంభిస్తున్న సాత్విక రెడ్డి

ఎన్‌సీసీతో దేశభక్తి, క్రమశిక్షణ

మొయినాబాద్ రూరల్, జూన్ 6 (ఆంధ్రజ్యోతి): విద్యార్థుల్లో దేశభక్తి, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు పెంపొందేందుకు ఎన్‌సీసీ వేదికని చైతన్య డీమ్డ్ యూనివర్సిటీ చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ సాత్వికరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మొయినాబాద్ మున్సిపల్ పరిధిలోని చైతన్య డీమ్డ్ యూనివర్సిటీలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎన్‌సీసీ కార్యాలయాన్ని ఆ సంస్థకు చెందిన కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ సీఎస్ రావుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి ఎస్‌సీసీ దోహదపడుతుందన్నారు. కార్యక్రమంలో మేజర్ రేవతి ప్రభాకరన్, కెప్టెన్ డాక్టర్ కవిత, తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమంలా మట్టి గణపతులను అందిద్దాం

» తాండూరు ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి


'మట్టిగణపతి.. మహా గణపతి' పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే

తాండూరు/తాండూరు రూరల్, జూన్ 6(ఆంధ్రజ్యోతి): తాండూరు ప్రాంతంలో ఈ ఏడాది వినాయక చవితి పండుగకు పది వేల మట్టి గణపతులను ఉద్యమంలా అందిద్దామని ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో హిందూ సంఘటన ఆధ్వర్యంలో రూపొందించిన 'మట్టి గణపతి - మహా గణపతి' వాల్ పోస్టర్‌ను డీఎస్పీ బాలకృష్ణరెడ్డితో కలిసి ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ పంపిణీ చేసేందుకు మట్టి గణపతి విగ్రహాలను తయారు చేయించాలని ఇన్‌చార్జి కమిషనర్‌ను ఆదేశించారు. కుల్కచర్లలో మట్టి విగ్రహాలను తయారుచేస్తున్న వారితో ఎమ్మెల్యే మాట్లాడారు. కార్యక్రమంలో డీసీసీబీ వైస్ చైర్మన్ రవీందర్‌గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ పట్లోళ్ల బాల్‌రెడ్డి, హిందూ ఉత్సవ కేంద్ర సమితి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల నర్సింహులు, హిందూ సంఘటన్ ప్రతినిధులు గాజుల బస్వరాజ్, పర్యాద రామకృష్ణ, రజనీకాంత్, గీత సత్సంగ్ ప్రతినిధులు సిద్ధార్థ, నరేందర్, పటేల్ విజయ్‌కుమార్, వేణు, చల్లా నారాయణ, ఆర్య సమాజ్ ప్రతినిధులు సంతోష్, దేవగారి రమేష్, బీసీ సంఘం నాయకుడు రాజ్ కుమార్ పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన విద్య

విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు భోజనం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం తాండూరు పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల పాఠశాలలో మధ్యాహ్న భోజనం పథకంలో భాగంగా వంట పాత్రలను అందజేశారు. నియోజకవర్గ పరిధిలోని 256 ప్రభుత్వ పాఠశాలలకు సంబంధించి వంట పాత్రలను ఏజెన్సీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించినట్లు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యేను ఎంఈవో వెంకటయ్య సన్మానించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ బాల్‌రెడ్డి, డీసీసీబీ వైస్ చైర్మన్ రవీందర్‌గౌడ్, నోడల్ అధికారి హరిశ్చందర్, ఎంఈవో వెంకటయ్య, కాంగ్రెస్ నాయకులు నర్సింహులు, హరీశ్‌రెడ్డి, హబీబ్‌లాలా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


పూజలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, బాలాజీసింగ్ తదితరులు

ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన

» ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి

ఆమనగల్లు, జూన్ 6 (ఆంధ్రజ్యోతి): ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పాలన సాగిస్తుందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి అన్నారు. ఆమనగల్లు, కడ్తాల్, వెల్దండ మండలాల పరిధిలో శుక్రవారం పర్యటించారు. పలు గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేశారు. స్థానిక నాయకులతో కలిసి ఇందిరమ్మ ఇళ్లకు భూమిపూజ చేశారు. వీరనాగమ్మ ఆలయంలో జరిగిన పూజల్లో పాల్గొన్నారు. ఆయా చోట్ల జరిగిన సమావేశాల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధి, పేదరిక నిర్మూలనకు సీఎం రేవంత్ రెడ్డి సాహసోపేత నిర్ణయాలు తీసుకుంటున్నారని పేర్కొన్నారు. ఆయన వెంట విద్యా కమిషన్ సభ్యుడు చారగొండ వెంకటేశ్, పీసీసీ అధికార ప్రతినిధి బాలాజీసింగ్, పీసీసీ సభ్యుడు ఆయిళ్ల శ్రీనివాస్‌గౌడ్, డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహ, విజయ్‌కుమార్ రెడ్డి, కాంగ్రెస్ మండలాధ్యక్షులు బీచ్యానాయక్, మానయ్య, జగన్, డీసీసీ ప్రధాన కార్యదర్శి బీక్యానాయక్, నాయకులు వెంకటయ్య, మోతిలాల్, పర్వత్‌రెడ్డి, విజేందర్‌గౌడ్, రామకృష్ణ, రామస్వామి, వెంకటేశ్ తదితరులు ఉన్నారు.

విద్యా సంస్థల్లో సౌకర్యాలు కల్పించాలి

కేశంపేట, జూన్ 6(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ విద్యా సంస్థల్లో కనీస సౌకర్యాలు కల్పించాలని కేశంపేట ఇన్‌చార్జి ఎంపీడీవో కిష్టయ్య అన్నారు. ఈ నెల 12న పాఠశాలలు తెరుచుకోనున్న నేపథ్యంలో కనీస సౌకర్యాల కల్పనపై ప్రిన్సిపాళ్లు, హెచ్‌ఎంలు, పంచాయతీ కార్యదర్శులు, అంగన్‌వాడీ సూపర్ వైజర్లతో శుక్రవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలల్లో తాగు నీరు, విద్యుత్ సౌకర్యం కల్పించాలని సూచించారు. పాఠశాలలను శుభ్రపరచాలన్నారు. ఇన్‌చార్జి ఎంఈవో చంద్రశేఖర్, ఏఈ ప్రదీప్ పాల్గొన్నారు.

ఘనంగా హనుమాన్ విగ్రహ ప్రతిష్ఠ


హనుమాన్ విగ్రహ, ధ్వజస్తంభ ప్రతిష్ఠ మహోత్సవంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

నందిగామ/చౌదరిగూడ, జూన్ 6(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని శ్రీనివాసులగూడలో హనుమాన్, వినాయకుడు, ధ్వజస్తంభ ప్రతిష్ఠను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మూడు రోజులుగా హోమాలు, యజ్ఞాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతిష్ఠ కార్యక్రమంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి, ఇతర నాయకులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా దేవాలయ కమిటీ సభ్యులు అతిథులను ఘనంగా సన్మానించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. అక్కడి నుంచి ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ జిల్లేడ్ చౌదరిగూడ మండల పరిధిలోని రావిర్యాల పంచాయతీలోని వీరసముద్రం గ్రామంలో కొనసాగుతున్న దేవతా మూర్తుల విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమానికి హాజరై ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చంద్రారెడ్డి, నాయకులు పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి, మురళీయాదవ్, ఈట గణేష్, జంగ నర్సింహులు, మామిళ్ల విఠల్, గొర్లపల్లి అశోక్, నవీన్‌గౌడ్, దర్శన్, సతీష్, గోపాల్‌రెడ్డి, శంకరయ్య, నర్సింహులు, కాట్న శ్రీశైలం, రవీందర్, శివ చారి, కృష్ణయ్య, రామ్‌రెడ్డి, రాజిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, మాదవరెడ్డి, మల్లేష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.


డిగ్రీ పట్టాలు పొందిన విద్యార్థులతో అధ్యాపకులు

ఫార్మసీకి ఉజ్వల భవిష్యత్తు

ఘట్‌కేసర్, జూన్6 (ఆంధ్రజ్యోతి): ఫార్మసీ రంగానికి ఉజ్వల భవిష్యత్ ఉందని కామినేని అకాడమీ ఆఫ్ మెడికల్ సైన్సెస్, రీసెర్చ్ సెంటర్ సూపరింటెండెంట్ డాక్టర్ కనుసాలీ అంజయ్య అన్నారు. శుక్రవారం ఘట్‌కేసర్ పరిధిలోని కొండపూర్‌లోని సంస్కృతి ఫార్మసీ కళాశాలలో గ్రాడ్యుయేషన్ డేను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఆయన మాట్లాడుతూ కొత్త ఔషధాల రూపకల్పనలో సైడ్ ఎఫెక్ట్స్ లేని ఫార్ములేషన్ల రూపకల్పనకు అధిక ప్రాధాన్యం ఉందన్నారు. కార్యక్రమంలో సంస్కృతి విద్యా సంస్థల చైర్మన్ ఏవీ రమణారెడ్డి, డైరెక్టర్ డాక్టర్ మల్లాది రమాకాంత్ రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ కొండా శ్రవణ్ కుమార్, అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, సిబ్బంది పాల్గొన్నారు.

క్రీమ్‌బన్‌లో సిగరెట్ ముక్క



ధారూరు, జూన్6(ఆంధ్రజ్యోతి): ఓ బేకరీలో కొనుగోలు చేసిన క్రీమ్ బన్‌లో సిగరెట్ ముక్క ఉండటంతో కొనుగోలుదారులు అవాక్కయ్యారు. ఈ సంఘటన వికారాబాద్ జిల్లా ధారూరులోని శుక్రవారం జరిగింది. ధారూరు చౌరస్తాలోని ఓ బేకరిలో ఇద్దరు వినియోగదారులు 4 క్రీమ్ బన్‌లను కొనుగోలు చేసి ఇంటికి తీసికెళ్లారు. తినడానికి విప్పితే అందులో సిగరెట్ ముక్క కనిపించింది. ఈ క్రీమ్ బన్‌ను తీసుకువచ్చి బేకరి యజమానిని ప్రశ్నిస్తే నిర్లక్ష్యంగా సమాధానమిచ్చాడని వారు వాపోయారు. బేకరీని సంబంధిత అధికారులు తనిఖీ చేసి యజమానిపై చర్యలు తీసుకోవాలని కోరారు.


చికెన్ షాప్‌ను సీజ్ చేస్తున్న మున్సిపల్ అధికారులు

మేడ్చల్‌లో చికెన్ షాపుల సీజ్

మేడ్చల్ టౌన్, జూన్ 6(ఆంధ్రజ్యోతి) నిబంధనలకు విరుద్ధంగా చికెన్ అమ్ముతున్న రెండు దుకాణాలను మేడ్చల్ మున్సిపల్ అధికారులు శుక్రవారం సీజ్ చేశారు. మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి ఆధ్వర్యంలో మున్సిపల్ సిబ్బంది పలు చికెన్ షాపులను, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లను తనిఖీ చేశారు. నిర్వాహకులు దుకాణాల వద్ద నిబంధనలకు విరుద్ధంగా చికెన్ నిల్వ చేసి విక్రయాలు జరుపుతునట్టు పరిశీలనలో తేలడంతో రెండు చికెన్ షాపులకు తాళం వేశారు. శుభ్రత పాటించని, చికెన్ నిల్వ చేసిన పలు ఫాస్ట్ ఫుడ్ సెంటర్లకు నోటీసులు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ నాగిరెడ్డి మాట్లాడుతూ.. నిబంధనలకు వ్యతిరేకంగా చికెన్ షాపులు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

పశువులకు టీకాలు వేయించాలి

మొయినాబాద్ రూరల్, జూన్ 6(ఆంధ్రజ్యోతి): పశువుల్లో లంపీ స్కిన్ వ్యాధి(ముద్దు చర్మం వ్యాధి) వ్యాప్తి చెందకుండా ప్రభుత్వం ఇస్తున్న టీకాలను పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల పశువైద్యాధికారి డాక్టర్ దేవిరెడ్డి కోరారు. శుక్రవారం మండలంలోని అమ్డాపూర్ గ్రామంలో పాడి పశువులకు టీకాలు వేసే కార్యక్రమంలో ఆమె పాల్గొని టీకాలు వేశారు. పాడి రైతులు, సిబ్బంది పాల్గొన్నారు.


నవాబుపేట: బడిబాట గ్రామ సభలో మాట్లాడుతున్న ఎంపీడీవో అనురాధ


బషీరాబాద్: జెడ్పీ ఉన్నత పాఠశాలలో మాట్లాడుతున్న ఎంపీడీవో విజయ్‌కుమార్


పెద్దేముల్: ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు, ఉపాధ్యాయులు


ఘట్‌కేసర్‌లో బడిబాట కార్యక్రమంలో భాగంగా ర్యాలీ నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

పిల్లలను సర్కారు బడిలో చేర్పించాలి

పిల్లలను సర్కారు బడిలో చేర్పించాలని అధికారులు పిల్లల తల్లిదండ్రులను కోరారు. వికారాబాద్, మేడ్చల్- మల్కాజిగిరి జిల్లాల్లో ప్రొఫెసర్ జయశంకర్ బాడిబాట కార్యక్రమంలో భాగంగా ర్యాలీలు నిర్వహించారు. గ్రామసభలు ఏర్పాటు చేసి ఉపాధ్యాయులు ప్రతిజ్ఞ చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో కల్పిస్తున్న సదుపాయాలపై అవగాహన కల్పించారు. ఈనెల 17 వరకు కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు.

- ఆంధ్రజ్యోతి నెట్‌వర్క్, జూన్ 6


మోమిన్‌పేట్: ఎన్కతలలో నిర్వహించిన బడిబాట కార్యక్రమంలో మాట్లాడుతున్న ఉపాధ్యాయుడు రమేశ్


దౌల్తాబాద్: అవగాహన కార్యక్రమంలో జీహెచ్‌ఎం శ్రీహరిరెడ్డి


ఘట్‌కేసర్ రూరల్: అంకుశాపూర్‌లో బడిబాట కార్యక్రమంలో ఎంఈవో శ్రీధర్ తదితరులు


బొంరాస్‌పేట్: బడిబాటలో తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తున్న ఉపాధ్యాయులు

మర్పల్లి: ఘనపూర్‌లో మాట్లాడుతున్న ఎంపీడీవో రాజమల్లయ్య →




బంట్వారం: బడిబాటలో మాట్లాడుతున్న ఎంఈవో వెంకటేశ్వర్‌రావు


దోమ: గ్రామసభలో మాట్లాడుతున్న ఎంపీడీవో గవ్యా


దుద్యాల: యూనిఫాంలు అందిస్తున్న ఎంఈవో విజయరామారావు


పరిగి: రూప్‌ఖాన్‌పేట్‌లో గ్రామస్తులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న ఎంఈవో గోపాల్


మేడ్చల్ టౌన్: అత్వేల్లిలో బడిబాట నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు

రైతులకు గిట్టుబాటు ధర కల్పించడమే లక్ష్యం

● పరిగి మార్కెట్ కమిటీ కార్యదర్శి విజయకిషోర్

ఫేస్ టు ఫేస్



పరిగి, జూన్ 6 (ఆంధ్రజ్యోతి): రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించడమే లక్ష్యంగా పని చేస్తున్నట్లు పరిగి వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి విజయకిషోర్ తెలిపారు. ఆయన శుక్రవారం ఆంధ్రజ్యోతికి ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడారు.

ఆంధ్రజ్యోతి: మార్కెట్‌లో సిండికేట్ దందా, జీరో వ్యాపారం నడుస్తుందన్న ఆరోపణలపై ఏమంటారు?

కార్యదర్శి: సిండికేట్, జీవో దందాలకు అవకాశం లేదు. ఓపెన్ టెండర్ ద్వారానే ధరలు నిర్ణయిస్తున్నాం. రైతులను మోసం చేస్తే ఎంతటివారైనా ఊరుకోం. గిట్టుబాటు ధర కల్పించడమే లక్ష్యంగా పని చేస్తాం. రైతులు దళారులను ఆశ్రయించొద్దు. నేరుగా మార్కెట్‌కే తేవాలి.

ఆంధ్రజ్యోతి: మార్కెట్ ఆదాయ లక్ష్యమేమిటి?

కార్యదర్శి: గతేడాది రూ.3.70కోట్లు లక్ష్యం ఉండగా, రూ.5.48కోట్ల ఆదాయం సమకూరింది. ఈ ఏడాదికి రూ.4.50లక్ష్యం పెట్టుకోగా, అంతకన్నా ఎక్కువగానే వస్తుందని ఆశిస్తున్నాం.

ఆంధ్రజ్యోతి: పరిగిలో ట్రేడర్స్, కమిషన్ ఏజెంట్ల సంఖ్య ఎంత?

కార్యదర్శి: 14మంది ట్రేడర్స్, 55మందికి కమిషన్ ఏజెంట్లకు లైసెన్స్‌లు ఉన్నాయి. 60 షెట్టర్లు, 16 వ్యాపార షాపులు ఉన్నాయి.

ఆంధ్రజ్యోతి: మార్కెట్‌లో చేపట్టబోయే అభివృద్ధి పనులేంటి?

కార్యదర్శి: రూ.3.33కోట్ల నిధుల మంజూరీకి ప్రతిపాదనలు పంపించాం. మూడు ప్లాట్‌ఫాంషెడ్లు, వాటర్‌ప్లాంట్, కొత్త కార్యాలయం, టాయిలెంట్ల నిర్మాణానికి చర్యలు తీసుకుంటాం.

ఆంధ్రజ్యోతి: ఇంటిగ్రేటెడ్ మార్కెట్ సంగతేంటి?

కార్యదర్శి: ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణ స్థలం మార్కెట్‌శాఖదే. మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో నిర్మాణానికి రూ.3కోట్లు మంజూరు చేసింది. నిధుల లేక పనులు నిలిచిపోయాయి. మునిసిపల్ నుంచి మార్కెట్‌శాఖకు బదలాయించాలని కలెక్టర్‌కు లేఖ రాశాం. మా పరిధిలోకి రాగానే టేకప్ చేస్తాం.

బియ్యం పంపిణీకి అష్టకష్టాలు

వర్షాల నేపథ్యంలో లబ్ధిదారులు ఇబ్బందులు పడొద్దని జూన్, జూలై, ఆగస్టు నెలలకు సంబంధించి రేషన్ బియ్యం పంపిణీ చేస్తున్న విషయం తెలిసిందే. ఈక్రమంలో బియ్యం పంపిణీలో ఇటు డీలర్లు, అటు లబ్ధిదారులు అష్టకష్టాలు పడుతున్నారు. మారిన సాఫ్ట్‌వేర్‌తో ఒక్కొక్కరికి బియ్యం పంపిణీకి సుమారు అరగంట పడుతుండటంతో లబ్ధి దారులు దుకాణాల వద్ద గంటల తరబడి నిరీక్షిస్తున్నారు. మరోపక్క వేలిముద్రల సేకరణ, సర్వర్ బిజీ, నెట్‌సిగ్నల్ సక్రమంగా లేకపోవడం వంటి సమస్యలు డీలర్లను వేధిస్తున్నాయి. బషీరాబాద్‌లోని రైల్వేస్టేషన్ వద్ద గల రేషన్ దుకాణం వద్ద లబ్ధిదారులు శుక్రవారం బియ్యం కోసం వేచిఉండగా 'ఆంధ్రజ్యోతి' క్లిక్ మనిపించింది.

- బషీరాబాద్, జూన్ 6 (ఆంధ్రజ్యోతి)


బషీరాబాద్‌లో రేషన్ దుకాణం వద్ద లబ్ధిదారులు

రాయితీపై జీలుగ విత్తనాలు

బషీరాబాద్, జూన్ 6(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం రైతులకు వ్యవసాయ శాఖ ద్వారా 50శాతం రాయితీపై జీలుగ విత్తనాలను అందిస్తున్నట్లు బషీరాబాద్ మండల వ్యవసాయాధికారి అనిత శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలానికి 18 క్వింటాళ్ల జీలుగ విత్తనాలు వచ్చాయన్నారు. జీలుగ క్వింటాల్ ధర రూ.14,25ఏ కాగా 50శాతం రాయితీతో రూ.7,125కు ఇస్తున్నట్లు తెలిపారు. 30కిలోల బస్తా ధర రూ.4,275కాగా రాయితీతో రూ.2,137.50కు వస్తుందన్నారు. అవసరమైన రైతులు పట్టాపాస్ బుక్, ఆధార్‌కార్డు, ఫోన్ నంబరు తీసుకుని గ్రామాల ఏఈవోలను సంప్రదించాలన్నారు.

సర్దుబాటు రగడ!

(ఐదో పేజీ తరువాయి)

అనుగుణంగా ఉపాధ్యాయులను సర్దుబాటు చేయాలనే నిబంధనలు ఉన్నాయి. సర్దుబాటు ప్రక్రియను గత యూడైస్ వివరాల ప్రాతిపదికన సర్దుబాటు చేపట్టనున్నారు. జిల్లాలో మొత్తం 1,062 ప్రభుత్వ, స్థానిక సంస్థల పాఠశాలలు ఉండగా, వాటిలో 776 ప్రాథమిక, 111 ప్రాథమికోన్నత, 175 ఉన్నత పాఠశాలలు ఉన్నాయి.

10 మందిలోపు విద్యార్థులుంటే..

10 మంది లోపు విద్యార్థులు ఉన్న పాఠశాలకు ఒకరు, 60 మందిలోపు ఉన్న చోట ఇద్దరు, 90 మందిలోపు ఉన్న దగ్గర ముగ్గురు, 120 మంది లోపు ఉన్న చోట నలుగురు, 150 మంది వరకు ఐదుగురు, 200 మందిలోపు విద్యార్థులు ఉంటే ఆరుగురు, 200 మంది దాటిన తర్వాత ప్రతి 40 మందికి ఒక ఉపాధ్యాయుడు ఉండేలా సర్దుబాటు చేయాలని విద్యాశాఖ ఉన్నతాధికారులు జారీ చేసిన ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు. కాగా, ప్రాథమికోన్నత పాఠశాలల్లో 20మంది లోపు ఉంటే ఇద్దరు ఉపాధ్యాయులు ఉండాలని, వారిలో ఒకరు భాషోపాధ్యాయుడు ఉండాలని సూచించారు. అదే ఉన్నత పాఠశాలల్లో 220 మంది వరకు విద్యార్థులు ఉంటే ఏడుగురు ఉపాధ్యాయులు, 250 మంది ఉంటే ఎనిమిది, 280 ఉంటే తొమ్మిది, 310 మంది ఉంటే 10 మంది ఉపాధ్యాయులు ఉండేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. 340 మంది ఉంటే 12, 370 మందికి 13, 400 మంది ఉంటే 14, 430 మంది కి 15, 460 మంది ఉంటే 16, 490 మంది ఉంటే 17 మంది ఉపాధ్యాయులు ఉండాలని సూచించారు. 520 మంది విద్యార్థులకు 18 మంది, 550 మందికి 19మంది, 610 మందికి 20 మంది, 640 మందికి 22 మంది, 670 మందికి 23, 700 మంది విద్యార్థులకు 24 మంది ఉపాధ్యాయులు ఉండేలా సర్దుబాటు చేయాలని స్పష్టత ఇచ్చారు.

60 మందికి ఇద్దరేనా?

ఓ పాఠశాలలో 60 మంది విద్యార్థులు ఉంటే, వారికి విద్యా బోధన చేసేందుకు ఇద్దరు ఉపాధ్యాయులు సరిపోతారని విద్యాశాఖ ఉన్నతాధికారులు జారీ చేసిన ఉత్తర్వుల్లో పేర్కొన్న విషయం తెలిసిందే. ఒకటి నుంచి ఐదో తరగతి వరకు మొత్తం 18 సబ్జెక్టులను ఇద్దరే ఎలా బోధించగలుగుతారని ఉపాధ్యాయ సంఘాల నేతలు ప్రశ్నిస్తున్నారు. విద్యా బోధన చేయడమే కాకుండా వివిధ రిపోర్టులు, నివేదికలు తయారు చేయాల్సి ఉంటుందని వాటికే ఒకరు సరిపోతే... మరొకరితోనే విద్యార్థుల చదువులు ఎలా కొనసాగుతాయనే ప్రశ్న ఉత్పన్నమవుతోంది. ఉపాధ్యాయ, విద్యార్థి నిష్పత్తి 1:20 ఉండే విధంగా సర్దుబాటు చేయాలని, 60 మందికి పైగా విద్యార్థులు ఉంటే ప్రతి తరగతి గదికి ఒక ఉపాధ్యాయుడు ఉండేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. విద్యార్థుల సంఖ్యతో సంబంధం లేకుండా తరగతికి ఒక ఉపాధ్యాయుడు వంతున కేటాయించాలనే డిమాండ్ కూడా వ్యక్తమవుతోంది.

రోడ్డు పనులను వేగవంతం చేయాలి

(ఐదో పేజీ తరువాయి)

నాణ్యతతో చేపట్టాలని అధికారులకు సూచించారు. రోడ్డు నిర్మాణ పనులను ఇచ్చిన గడువులోపు పూర్తి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా కడా ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డి, పంచాయతీ రాజ్ ఈఈ సత్యనారాయణరెడ్డి, డీఈ సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

పనుల్లో నాణ్యత పాటించాలి

ప్రభుత్వ అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలని కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం దుద్యాల మండలంలోని హకీంపేట్‌లో చేపడుతున్న ఇంటిగ్రేటెడ్ కాంప్లెక్స్ భవన నిర్మాణ పనులను, పులిచర్లకుంట తండా, గౌరారం నుంచి లగచర్ల వరకు రోడ్డు పనులను ఆయన పరిశీలించారు. పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను సూచించారు. ఆయనతో పాటు కడా ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డి, పంచాయతీరాజ్ ఈఈ సత్యనారాయణరెడ్డి, డీఈ సుదర్శన్, పీఆర్‌ఏఈ సుదర్శన్‌రెడ్డి, నాయకులు సంజీవ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికులకు వైద్య పరీక్షలు

శామీర్‌పేట, జూన్ 6 (ఆంధ్రజ్యోతి): తూంకుంట మున్సిపల్ పరిధిలోని పోతాయిపల్లి వార్డు కార్యాలయంలో శుక్రవారం కమిషనర్ ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికులకు వైద్యపరీక్షలను నిర్వహించారు. మున్సిపల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 100 రోజుల ప్రణాళికలో భాగంగా ఈ హెల్త్ క్యాంప్‌ను నిర్వహించారు. తూంకుంట మున్సిపల్‌కు చెందిన పారిశుధ్య కార్మికులకు వైద్యులు వివిధ రకాల టెస్ట్‌లను చేసి ఉచితంగా మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ శ్రావణ్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

కంప్యూటర్ శిక్షణ పొందిన విద్యార్థులకు పరీక్షలు

కొడంగల్ రూరల్, జూన్ 6 (ఆంధ్రజ్యోతి): డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కంప్యూటర్ మిషన్ ఆధ్వర్యంలో ఆనూస్ కంప్యూటర్ శిక్షణ కేంద్రం కొడంగల్‌లో వేసవికాలంలో కంప్యూటర్ శిక్షణ పొందిన 146మంది విద్యార్థులకు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం పరీక్షలు నిర్వహించినట్లు నిర్వాహకులు పద్మనాభరెడ్డి తెలిపారు. పరీక్ష కేంద్రాన్ని ప్రిన్సిపల్ నర్సింహారెడ్డి పరిశీలించారు. పరీక్షలు పాస్ అయిన విద్యార్థులకు వచ్చే నెల 6వ తేదీన సర్టిఫికెట్లు ఇవ్వనున్నట్లు తెలిపారు.

లక్ష్యం 70.60 లక్షలు

(ఐదో పేజీ తరువాయి)



గురించి ఆలోచించకపోవడంతో సమస్యలు తలెత్తుతున్నాయి. సంరక్షించలేని ప్రాంతాల్లో మొక్కలను నాటడంతో ఆనవాళ్లు లేకుండా పోతున్నాయి. విద్యుత్ తీగలు ఉన్న ప్రాంతాల్లో వాటి కింద మొక్కలు నాటుతున్నారు. దీంతో ఆ మొక్కలు పెరిగిన తర్వాత సమస్యలు ఉత్పన్నమౌతున్నాయి. మొక్కలు పెరిగి తీగలకు తగలడంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుంది. దీనితో వాటినే నరికేస్తున్నారు. కొన్ని చోట్ల లక్ష్యం మేర మొక్కలను నాటి చేతులు దులుపుకుంటున్నారే తప్ప వాటిని సంరక్షించడం లేదనే ఆరోపణలు ఉన్నాయి.

రూరల్ మండలాల్లో అధికంగా..

జిల్లాలోని 13 మున్సిపాలిటీల్లో బోడుప్పల్, ఫీర్జాదిగూడ, జవహర్‌నగర్, నిజాంపేట, మేడ్చల్, పోచారం, తూంకుంట, దుండిగల్, ఘట్‌కేసర్, నాగారం, దమ్మాయిగూడ, గుండ్లపోచంపల్లి మున్సిపాల్టీల్లో మొత్తం 57,29,000 లక్షల మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. అలాగే జిల్లాలోని మూడు రూరల్ మండలాలు మేడ్చల్, మూడచింతలపల్లి, శామీర్‌పేట మండలాల్లో 3,50,300 మొక్కలు నాటనున్నారు. అలాగే వన మహోత్సవంలో జిల్లాలో వివిధ శాఖలు ఎక్సైజ్, మైన్స్, విద్యా, హార్టీకల్చర్, అటవీ, పంచాయతీరాజ్ ఇంకా వివిధ శాఖలకు కలిపి 9,81,100 మొక్కలు నాటనున్నారు.

భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం


కొడంగల్: దరఖాస్తులను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ లింగ్యానాయక్

కొడంగల్, జూన్ 6 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టంతో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని అదనపు కలెక్టర్ లింగ్యానాయక్ అన్నారు. ఉడిమేశ్వరంలో శుక్రవారం అధికారులు రెవెన్యూ సదస్సు నిర్వహించారు. అధికారులు ప్రతీ దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ విజయ్‌కుమార్, డిప్యూటీ తహసీల్దార్ నవీన్ పాల్గొన్నారు.

కొడంగల్ రూరల్: మండలంలోని ఉడిమేశ్వరంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సులో సబ్ కలెక్టర్ లింగ్యానాయక్ పాల్గొని భూ సంబంధిత సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియ, హెల్ప్‌డెస్క్, దరఖాస్తుల స్వీకరణ కౌంటర్ వద్ద సదుపాయాలు, సిబ్బంది పనితీరును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాస్ పాల్గొన్నారు. అదేవిధంగా అప్పాయిపల్లిలో నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సులో తహసీల్దార్ విజయ్‌కుమార్ పాల్గొని రైతుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు.

తాండూరు రూరల్: అల్లాపూర్‌లో శుక్రవారం జరిగిన రెవెన్యూ సదస్సులో అదనపు కలెక్టర్ లింగ్యానాయక్ సందర్శించి రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ తారాసింగ్, సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

యాలాల: మండల పరిధిలోని గిరిజాపూర్‌లో శుక్రవారం నిర్వహించిన రెవెన్యూ సదస్సులను అదనపు కలెక్టర్ లింగ్యానాయక్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వెంకటస్వామి, సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

బషీరాబాద్: గొట్టిగఖుర్దులో శుక్రవారం జరిగిన రెవెన్యూ సదస్సును సబ్ కలెక్టర్ ఉమాశంకర్‌ప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. డీటీ రుక్సానబేగం, ఆర్‌ఐ సుధను భూసమస్యలపై వచ్చిన ఫిర్యాదుల విషయం అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్లు, వీఆర్‌ఏలు పలువురు పాల్గొన్నారు.

పెద్దేముల్: మంబాపూర్, గొట్లపల్లి గ్రామాల్లో శుక్రవారం భూభారతి రెవెన్యూ సదస్సులు జరిగాయి. గొట్లపల్లిలో ఒకటి, మంబాపూర్‌లో ఐదు దరఖాస్తులు వచ్చాయని డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాసులు తెలిపారు.

దుద్యాల: నాజ్‌ఖాన్‌పల్లిలో డిప్యూటీ తహసీల్దార్ వీరేశ్‌బాబు శుక్రవారం రెవెన్యూ సదస్సు నిర్వహించి రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఐ నవీన్‌కుమార్, సిబ్బంది పకీరప్ప, ఉషప్ప తదితరులు పాల్గొన్నారు.

బొంరాస్‌పేట్: తుంకిమెట్లలో శుక్రవారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. రైతుల నుంచి 13 దరఖాస్తులను స్వీకరించినట్లు తహసీల్దార్ పద్మావతి తెలిపారు.

వికారాబాద్: మండల కేంద్రంలో తహసీల్దార్ శ్రీనివాస్ శుక్రవారం భూభారతిపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఐ భాగ్యలక్ష్మి, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మర్పల్లి: మండలంలోని బూచన్‌పల్లి, కొంశెట్టిపల్లి గ్రామాల్లో తహసీల్దార్ పురుషోత్తం శుక్రవారం రెవెన్యూ సదస్సులు నిర్వహించి దరఖాస్తులు స్వీకరించారు.

మోమిన్‌పేట్: బూరుగుపల్లి, కాస్లాబాద్ గ్రామాల్లో శుక్రవారం రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. తహసీల్దార్ రవీందర్ రైతుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ సురేశ్, ఆర్‌ఐలు గోవర్ధన్, సరిత పాల్గొన్నారు.

నవాబుపేట: లింగంపల్లి, అత్తాపూర్, అక్నాపూర్ గ్రామాల్లో శుక్రవారం రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. తహసీల్దార్ బుచ్చయ్య రైతుల నుంచి అధికారులు దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ శ్రీలత, ఆర్‌ఐ రాజు, రజిత, సిబ్బంది శ్రీశైలం, ఆసిఫ్, నర్సింహా పాల్గొన్నారు.

ఘట్‌కేసర్ సబ్‌రిజిస్ట్రార్‌గా నవీన్



ఘట్‌కేసర్, జూన్ 6 (ఆంధ్రజ్యోతి): ఘట్‌కేసర్ సబ్ రిజిస్ట్రార్‌గా నవీన్ ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. కొంత కాలంగా సీనియర్ అసిస్టెంట్ అయిన అనిల్ ఇన్‌చార్జి సబ్‌రిజిస్ట్రార్‌గా బాధ్యతలు నిర్వహించారు. దీంతో ప్రభుత్వం హైదరాబాద్‌లోని రెడ్‌హిల్స్ డీఆర్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న నవీన్‌ను ఘట్‌కేసర్‌కు బదిలీ చేయడంతో ఇక్కడ ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. కాగా నూతన సబ్ రిజిస్ట్రార్‌గా బాధ్యతలు చేపట్టిన నవీన్‌ను మేడ్చల్ జిల్లా రియల్టర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు మహేష్ ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

త్యాగానికి ప్రతీక బక్రీద్



మేడ్చల్, జూన్ 6 (ఆంధ్యజ్యోతి ప్రతినిధి): బక్రీద్ పండుగ త్యాగానికి ప్రతీక అని మేడ్చల్ నియోజకవర్గ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. ఈ మేరకు బక్రీద్ పండగను పురస్కరించుకొని శుక్రవారం ఓ ప్రకటనలో ఎమ్మెల్యే మల్లారెడ్డి ముస్లింలకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. సోదరభావం, శాంతి సామరస్యాలను పెంపొందించే బక్రీద్ పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని పేర్కొన్నారు.

అధికారుల సూచనలు పాటించాలి

ఘట్‌కేసర్ రూరల్, జూన్ 6 (ఆంధ్రజ్యోతి): రైతులు వ్యవసాయ శాస్త్రవేత్తల, అధికారుల సలహాలు, సూచనలు పాటించాలని మండల వ్యవసాయ అధికారి లావణ్య తెలిపారు. ఘట్‌కేసర్ మున్సిపాలిటీ, మాదారంలో శుక్రవారం రైతు ముగింట్లో శాస్త్రవేత్తల కార్యక్రమం జరిగింది. ఏఈవో జగదీష్, మంజుల పాల్గొన్నారు.

పౌష్టికాహారం తీసుకోవాలి

తాండూరు, జూన్ 6(ఆంధ్రజ్యోతి): టీబీ, హెచ్‌ఐవీ పేషంట్లు పౌష్టికాహారం తీసుకోవాలని డీఎంహెచ్‌వో వెంకటమరణ సూచించారు. ఆయన తాండూరులో శుక్రవారం ప్రైవేటు ప్రాక్టీషనర్ అసోసియేషన్, స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో టీబీ, హెచ్‌ఐవీ రోగులకు న్యూట్రిషన్ కిట్స్ అందజేసే కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌వో, జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రవీంద్ర యాదవ్, ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి భూమిపూజ

తాండూరు, జూన్ 6(ఆంధ్రజ్యోతి): తాండూరు భద్రేశ్వర దేవస్థానం షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి భూమిపూజ చేశారు. ఆయన శుక్రవారం భూమి పూజచేసి పనులను ప్రారంభించారు. ఆలయాభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ పటేల్ కిరణ్‌కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్‌రెడ్డి, వీరశైవసమాజ ప్రతినిధులు జొన్నల బస్వరాజ్ పాల్గొన్నారు.

అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు

బొంరాస్‌పేట్, జూన్ 6 (ఆంధ్రజ్యోతి): అర్హులందరికీ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తుందని కాంగ్రెస్ నాయకులు అన్నారు. నాందర్‌పూర్ గ్రామంలో ఇందిరమ్మ శుక్రవారం లబ్ధిదారులకు ప్రొసీడింగ్‌లు అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శోభారాణి, కాంగ్రెస్ నాయకులు మల్లికార్జున్, నర్సింహులుగౌడ్, జయకృష్ణ, వెంకట్రాములుగౌడ్, రామ్‌రెడ్డి పాల్గొన్నారు.

బీజేపీ బలోపేతానికి కృషి చేయాలి

మేడ్చల్ టౌన్, జూన్ 6 (ఆంధ్రజ్యోతి) పార్టీ బలోపేతానికి ప్రతీ ఒక్కరు కృషి చేయాలని బీజేపీ మేడ్చల్ ఇన్‌చార్జి రవీందర్‌గౌడ్ పిలుపునిచ్చారు. మేడ్చల్ మున్సిపల్‌లో శుక్రవారం బీజేపీ నాయకుల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ బీజేపీ అధ్యక్షురాలు జె.శైలజ పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం

శామీర్‌పేట, జూన్ 6 (ఆంధ్రజ్యోతి): తుర్కపల్లి పరిధిలో శుక్రవారం జినోమ్ వ్యాలీలోని జీవీ డిస్కవరీ సెంటర్స్ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అలియాబాద్ మున్సిపల్‌కు చెందిన, జీవీ డిస్కవరీ సెంటర్ కంపెనికి చెందిన కార్మికులు, ప్రతినిధులు తుర్కపల్లిలోని విధుల్లోని ప్లాస్టిక్, చెత్తా చెదారాన్ని తొలగించి శుభ్రం చేశారు.

చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

కీసర రూరల్, జూన్ 6 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని నాగారం మున్సిపల్ కమిషనర్ భాస్కర్‌రెడ్డి అన్నారు. నెల రోజులుగా జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన వేసవి శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించి విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో అథ్లెటిక్స్ కోచ్ అండ్ ఇన్‌చార్జి తిరుమల్‌రావు పాల్గొన్నారు.

శామీర్‌పేట: తూంకుంట మున్సిపల్‌లోని జడ్పీ ఉన్నత పాఠశాలలో డీవైఎస్‌వో ఆధ్వర్యంలో శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఖోఖో అసోసియేషన్ ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు గుర్రం సత్తిరెడ్డి హాజరయ్యారు. శిబిరంలో జిల్లాకు చెందిన 60 మంది క్రీడాకారులు శిక్షణ పొందినట్లు ఆయన వివరించారు.

తడి, పొడి చెత్తపై అవగాహన


దుకాణ యజమానికి ట్రేడ్ లైసెన్స్ అందిస్తున్న కమిషనర్ బల్‌రామ్‌నాయక్

కొడంగల్, జూన్ 6 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న 100 రోజుల కార్యచరణలో భాగంగా శుక్రవారం కొడంగల్ మున్సిపాలిటీలో మున్సిపల్ కమిషనర్ బల్‌రామ్‌నాయక్ ప్రజలకు అవగాహన కల్పించారు. స్థానిక హోటళ్లు, రెస్టారెంట్లు, బేకరీలు, స్వీట్ దుకాణాలు తదితర దుకాణాల యజమానులు ట్రేడ్ లైసెన్స్ పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది భరత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.